కథ

# అందమైన జీవితం

**విజయవాడ రైల్వే స్టేషన్!**

**సమయం రాత్రి పది గంటలు కావస్తూ వుంది. ప్రయాణీకుల హడావిడితో, టీ కాఫీలు అమ్మే వాళ్ల అరుపులతో స్టేషన్ ఎంతో సందడిగా వుంది.**

**ఒక చేత్తో సూట్‌కేసు పట్టుకొని, మరొక చేత్తో భార్య శారద చేతిని పట్టుకొని నడిపిస్తూ ఆరో నెంబరు ప్లాట్‌ఫారం మీదికి చేరుకున్నాడు విశ్వం!**

విశాఖపట్టణం నుండి తిరుపతి వెళ్లే తిరుమల ఎక్స్‌ప్రెస్ ఆ ప్లాట్‌ఫారం మీద ఆగి వుంది. తాము రిజర్వేషన్ చేయించుకున్న కంపార్ట్‌మెంట్ వెదుక్కొని అందులోకి ప్రవేశించి తమ సీట్లలో కూర్చున్నారు ఆ దంపతులు.

శారద తల వెనక్కి వాల్చి కళ్లు మూసుకుంది. గుండెల్లో గూడుకట్టుకున్న ఆవేదనంతా ముఖంలో ప్రతిఫలిస్తూ ఆమె ముఖం బాగా వాడిపోయి వుంది. కళాకాంతులు లేవు. కన్నీటి చారలు ముఖం మీద మిగిలివున్నాయి.

ఒక్కక్షణం భార్య ముఖంలోకి పరికించి చూసిన విశ్వం యివన్నీ గమనించి తల్లడిల్లిపోయాడు.

'ఎలా వుండే శారద ఎలా అయిపోయింది? తను ఎంత సముదాయించినా, సర్దిచెప్పినా జరిగిన దుస్సంఘటన ప్రభావం నుండి ఆమె తేరుకోలేకపోతున్నది. ఇది సహజం' అనుకున్నాడు విశ్వం మనసులో.

ట్రెయిన్ బయలుదేరింది.

రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్ కనుక కాస్తంత ప్రశాంతంగానే వుంది లోపల. కొందరు అప్పుడే నిద్రలోకి జారుకుంటున్నారు.

గుండెల్లో నుండి పొంగుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకోవటం అసాధ్యం అయింది శారదకి. పెదాలు బిగబట్టి నిశ్శబ్దంగా రోదించసాగింది.

''శారదా! ఏమిటిది? నిగ్రహించుకో!'' అని బ్రతిమాలసాగాడు విశ్వం.

''ఎలా నిగ్రహించుకోగలనండీ! నావల్ల కావడం లేదు. ఏ జన్మలో ఏం పాపం చేశామని యిప్పుడు మనకీ కడుపుకోత?'' అంటూ కుమిలి కుమిలి ఏడ్వసాగింది.

ఆమెను కాసేపు అలా ఏడ్వనివ్వడమే మంచిదనిపించింది విశ్వానికి. ఆ విధంగానైనా ఆమె గుండెల్లో సుళ్లు తిరుగుతున్న ఆవేదనా తరంగాలు స్థిమితపడితే కాసేపటికి మామూలు మనిషి కాగలదు అనుకున్నాడు.

ట్రెయిన్ క్రిష్ణా బ్యారేజ్ మీద వెళుతుండగా భార్యను పట్టడం కష్టం అయింది విశ్వానికి!

శారద కిటికీలో నుండి క్రిష్ణవేణి నదిని చూస్తూ ''అమ్మా కృష్ణమ్మ తల్లీ! నా బిడ్డ చితాభస్మాన్ని నీలో కలిపి కొండంత గుండె భారంతో తిరిగి వెళుతున్నాము. కడుపుకోతతో మిగిలిన బ్రతుకంతా గడపమని మా ముఖాన రాశాడు ఆ దేవుడు. కనీసం మా బిడ్డ అయినా నీ చల్లని ఒడిలో శాంతిగా వుండేటట్లు దీవించు తల్లీ!'' అంటూ కిటికీ కమ్ములకు తల బాదుకుని ఏడ్వసాగింది.

విశ్వానికి కూడా ఆవేదన అణచుకోవడం అసాధ్యం అయింది. ఇంతసేపు అతి కష్టం మీద అణిచిపెట్టుకున్న ఆవేదన ఒక్కసారిగా వెలుపలికి రావడంతో కళ్లనీళ్ల పర్యంతం అయ్యాడు.

''ఊరుకో శారదా! ఎంత ఏడ్చినా, ఎన్ని కన్నీళ్లు కార్చినా మన శిరీష తిరిగి రాదు కదా! తనకీ, మనకీ రుణానుబంధం యింతేనని సరిపెట్టుకొని, ఆ చిట్టితల్లి మనకు మిగిల్చి వెళ్లిన జ్ఞాపకాలనే తలచుకుంటూ యికపై మనం బ్రతుకుదాం, అంతే!'' అన్నాడు గాద్గదికంగా.

''ఎందుకింత అన్యాయం చేసి వెళ్లిపోయింది నా బిడ్డ! గుండెల్లో పెట్టుకొని ఎంత గారాబంగా పెంచుకున్నాము? తెలిసో తెలియకో ఒక తప్పు చేసింది. కన్నవాళ్లుగా మనం ఆ తప్పుని క్షమించి కాపాడుకుంటామని ఎందుకు ఆలోచించలేకపోయింది? ఎందుకిలా జీవితాన్ని చేజేతులా అంతం చేసుకుంది? మనకెందుకు యింత కడుపుకోతను మిగిల్చి వెళ్లిపోయిందండీ! చెప్పండి'' అంటూ భర్తను కౌగిలించుకొని వెక్కి వెక్కి ఏడ్వసాగింది శారద!

విశ్వం శారదను అనునయిస్తూ, ''భగవంతుడు శిరీషను అల్పాయుష్కురాలిగా మన కడుపున పడేశాడు. ఆయుష్షు తీరింది, వెళ్లిపోయింది. మనకింతవరకే ప్రాప్తి అని సరిపెట్టుకొని మనసు రాయిచేసుకోవాలి శారదా! ఎక్కువగా ఆలోచించి ఆరోగ్యం పాడుచేసుకోవద్దు. పడుకో!'' అని చెప్పి భార్యను బెర్త్‌మీద పడుకోబెట్టాడు.

ఏడ్చి ఏడ్చి అలిసి అలాగే నిద్రలోకి జారుకుంది శారద! ఆ తర్వాత తను వెళ్లి పై బెర్త్‌మీద పడుకున్నాడు విశ్వం! కళ్లు మూసుకున్నాడే కానీ నిద్రరావడం లేదు. ఎంత అణిచిపెట్టుకున్నా ఆవేదన ఆగటం లేదు. పద్దెనిమిదేళ్లకే నూరేళ్ల జీవితాన్ని అంతం చేసుకొని వెళ్లిపోయిన కుమార్తె శిరీష రూపం కళ్లముందు కదలాడసాగింది. అప్రయత్నంగానే గతం అతని మనసులో మెదలసాగింది.

★ ★ ★

శారద, విశ్వం దంపతుల ఏకైక కుమార్తె శిరీష! ఆడపిల్ల పుట్టిందనే ఆలోచనను ఏమాత్రం మనసులోకి రానీకుండా, లక్ష్మీదేవి తమ కడుపున పుట్టినట్లుగా మురిసిపోయారు ఆ దంపతులు. చిన్నప్పటినుంచీ శిరీషను ఎంతో గారాబంగా పెంచుకున్నారు. ఆర్థికంగా అంత స్థితిమంతులు కాకపోవటం చేత, ఒక్క బిడ్డను బాగా చదివించి ఘనంగా పెళ్లి చేసి పంపితే చాలు అనే ఉద్దేశ్యంతో, మరో బిడ్డను గురించి ఆలోచించకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నాడు విశ్వం. తమ ఆశలు, ప్రాణాలు శిరీష మీదనే పెట్టుకొని పెంచసాగారు.


టెన్త్‌క్లాసులో శిరీష ఆర్డినరీ క్లాసులో పాస్ కావడంతో, చదువులో మెరుగుపడాలని నెల్లూరులోని రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్‌లో చేర్పించారు. తమ శక్తికిమించిన పనే అయినా, శిరీష చదువులో బాగా రాణించాలని ఖర్చుకి వెనకాడలేదు ఆ భార్యాభర్తలు. తమ ఖర్చులు, కుటుంబ ఖర్చులు సాధ్యమైనంతగా తగ్గించుకుని శిరీషకు ఏ లోటూ కలగకుండా డబ్బు పంపేవారు. వారానికి ఒకసారి ఆదివారం శిరీష తనే యింటికి వచ్చేది. మరీ చూడాలనిపిస్తే వీళ్లే కాలేజీకి వెళ్లి శిరీషను చూసి వచ్చేవాళ్లు!

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో ఫస్ట్‌క్లాస్‌లో పాసయింది శిరీష! శారద, విశ్వంల ఆనందానికి హద్దులు లేవు. ఆర్థికంగా వాళ్లు పడుతున్న కష్టాలేవీ ఆ క్షణంలో వాళ్లకు గుర్తు రాలేదు. తాము ఆశించిన ఫలితం దక్కిందని ఎంతగానో మురిసిపోయారు.

సెకండియర్ చివర్లో ఒక ఆదివారం యింటికి వస్తూ తనతోపాటు ఒక యువకుడిని యింటికి వెంటబెట్టుకొని వచ్చింది శిరీష! ఆ కుర్రాడు తన క్లాస్‌మేట్ అనీ, పేరు ఫణీంద్ర అనీ తల్లిదండ్రులకు పరిచయం చేసింది. కాలేజీ విద్యార్థినీ విద్యార్థుల మధ్య స్నేహం, చనువు, సాన్నిహిత్యం సహజమే కనుక దాన్ని గురించి పెద్దగా ఆందోళన

చెందలేదు, ఆలోచించలేదు శిరీష తల్లిదం(డులు. కానీ అదే వాళ్లు చేసిన పొరపాటు అని ఆ తర్వాతే వాళ్లకు తెలిసింది. శిరీష తరచూ ఆ కుర్రవాడితో కలిసి ఐస్ క్రీం పార్లర్స్‌లో, సినిమా హాల్స్‌లో కనిపిస్తున్నట్లుగా తెలుసుకొని ఆందోళన చెందారు. ఒక ఆదివారం శిరీష యింటికి రాగానే ఈ విషయం గురించి అడిగారు. శిరీష ఏమాత్రం గాభరా చెందకుండా, భయపడకుండా, తనూ , ఫణీంద్ర ప్రేమించుకుంటున్నట్లుగా సూటిగా చెప్పింది. నిర్ఘాంతపోయారు శారద, విశ్వం!

''చూడు తల్లీ! నిన్ను పెద్ద చదువులు చదివించాలనీ, ఆ తర్వాత మంచి సంబంధం చూసి పెళ్లి చెయ్యాలనీ కలలు కంటున్నాం. నువ్వేమో అప్పుడే ప్రేమ, పెళ్లి అంటున్నావు. ఇప్పుడు నీ వయసెంత? పద్దెనిమిది పూర్తిగా నిండలేదు. పెళ్లిని గురించి ఆలోచించవలసిన వయసు కాదిది. ముందు చదువుమీద దృష్టి పెట్టు'' అని ఎంతగానో నచ్చ చెప్పారు శిరీషకు!



వాళ్ల మాటలు శిరీష మనసులోకి ఎంత మాత్రం ఎక్కలేదు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తికాగానే యింటికి కూడా రాకుండా అట్నుంచి అటే ఫణీంద్రతో వెళ్లిపోయింది. ఇది తెలిసి శారద గుండెలు పగిలేలా ఏడ్చింది. విశ్వం పైకి ఎంతో నిబ్బరంగా కనిపిస్తున్నా మనసులో అమితంగా కుమిలిపోసాగాడు. కూతురుకోసం వెదకడం ఆరంభించాడు. ముందుగా ఫణీంద్ర తల్లిదండ్రుల అడ్రసు కాలేజీలో కనుక్కొని అక్కడికి వెళ్లాడు. వాళ్లిద్దరూ అక్కడికి కూడా రాలేదనీ, ఫణీంద్ర తల్లిదండ్రుల పరిస్థితి కూడా తమలాంటిదేనని తెలుసుకొని ఖిన్నుడయ్యాడు విశ్వం! కూతురు జాడ తెలుసుకునే ప్రయత్నాలు ఏ ఒక్కటి కూడా సత్ఫలితాన్ని యివ్వలేదు. నెలలు గడిచిపోతున్నాయి. శిరీష మీద బెంగతో శారద అనారోగ్యానికి గురయి రోజు రోజుకీ క్షీణించసాగింది!

**ఇ.టి.రామారావు**

దాదాపు ఆరు నెలలకు శిరీష దగ్గర నుండి ఉత్తరం అందుకున్నారు తల్లిదండ్రులు. అందులోని సారాంశం వాళ్లను నిలువునా కృంగదీసింది. తనూ, ఫణీంద్ర గుళ్లో పెళ్లి చేసుకొని రాజమండ్రిలో కాపురం పెట్టామనీ, తమ ఆచూకీ తెలుసుకున్న ఫణీంద్ర తల్లిదండ్రులు వచ్చి అతడిని తమతో తీసుకెళ్లిపోయారనీ, ఫణీంద్ర నిర్దాక్షిణ్యంగా తనను వదిలేసి వాళ్లతో వెళ్లిపోయాడనీ, తను పూర్తిగా మోసపోయాననీ, తన బ్రతుకు అంధకారమయం అయి

పోయిందనీ ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి పరిస్థితులలో యింటికి తిరిగొచ్చి తల్లిదండ్రులను అవమానాలకూ, అవహేళనలకూ గురిచెయ్యలేననీ, అందుకే ఈ లోకం నుండి శాశ్వతంగా తప్పుకోవాలని అనుకుంటున్నట్లుగా వ్రాసింది.

## విశ్వాసం

**ఏ నిముషానికి ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. సినిమా ఇండస్ట్రీలో మొన్నమొన్నటివరకూ ఓ వెలుగు వెలిగినవారు హఠాత్తుగా కనమరుగైపోవచ్చు. 'సీతారామయ్యగారి మనవరాలు', 'సుందరకాండ' వంటి ఫ్యామిలీ సెంటిమెంట్ చిత్రాల్లో నటించిన మీనా హవా చాలాకాలం పాటు నడిచింది. కాలమే అన్నీ నిర్ణయిస్తుందన్నట్టుగా చాలాకాలంనుంచి తెలుగుతెరకి దూరమైన ఈ బొద్దుగుమ్మ యాక్షన్ హీరో శ్రీహరికి జంటగా 'సింహాచలం'లో నటిస్తోంది. ఇంతకుముందు తాను నటించిన సినిమాల కంటే ఈ చిత్రం భిన్నంగా ఉంటుందని చెబుతున్న మీనా ఈ చిత్రం తనకి మంచి బ్రేక్‌నిస్తుందని, అవకాశాలకు నాంది పలుకుతుందన్న విశ్వాసంతో ఉంది. ఈ చిత్రం విజయవంతం అయితే మళ్లీ తన హవా కొనసాగుతుందన్న ఆశాభావంతో ఉందీ నటీమణి. చూద్దాం!**



శిరీష చేసిన పని ఎలాంటిదయినా, ఇప్పుడు ఆమె వున్న పరిస్థితులలో ఎక్కడో ఒంటరిగా వదిలెయ్యడం భావ్యం కాదని, తనతోపాటు యింటికి తీసుకొచ్చి ఆమె జీవితానికి న్యాయం చెయ్యడం తండ్రిగా తన బాధ్యత అని భావించిన విశ్వం హుటాహుటిన శిరీష ఉత్తరంలో వ్రాసిన అడ్రసు వెదుక్కుంటూ వెళ్లాడు. కానీ అప్పటికే జరగవలసిన ఘోరం జరిగిపోయింది. జరిగిన మోసాన్ని, అవమానాన్ని భరించలేక, తల్లిదండ్రులకు ముఖం చూపించలేక ఆత్మహత్య చేసుకుంది శిరీష! ఎంతో ఆశతో వెళ్లిన విశ్వానికి కూతురు శవం స్వాగతం పలికింది. ఆ శవాన్ని యింటికి తీసుకొచ్చి అంత్యక్రియలు జరిపించారు. నెలరోజుల తర్వాత ఆమె చితాభస్మాన్ని పవిత్ర కృష్ణానదిలో కలపడానికి విజయవాడకు వచ్చారు విశ్వం దంపతులు. ఆ కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని నెల్లూరుకు తిరుగుప్రయాణం అయ్యారు!

★ ★ ★

ఆలోచనల నుండి తేరుకున్న విశ్వం రైలు ఏదో స్టేషన్లో ఆగినట్లుగా గ్రహించి క్రిందికి దిగి ప్లాట్‌ఫారం మీదికి చేరుకున్నాడు. ఒంగోలు స్టేషన్ అది! విశ్వం టీ త్రాగి మళ్లీ కంపార్ట్‌మెంటులోకి ప్రవేశించాడు. శారద గాఢనిద్రలో వుండటం గమనించి సంతృప్తి చెందాడు.

ట్రెయిన్ బయలుదేరుతుండగా పరుగెత్తుకుంటూ వచ్చి హడావిడిగా ఆ కంపార్ట్‌మెంట్‌లో ప్రవేశించింది ఒక యువతి. దాదాపు పదిహేడేళ్ల వయసుంటుంది ఆ యువతికి. భుజానికి ఎయిర్ బ్యాగ్ తగిలించుకొని వుంది. అంతర్రాత్రి వేళ ఒంటరిగా రైలు ఎక్కిన ఆ యువతిని ఆశ్చర్యంగా చూశాడు విశ్వం.

ఆమె ముఖం నిండా కంగారు, ఆందోళన. ఎవరికోసమో వెదుకుతున్నట్లు ఆమె కళ్లు కంపార్ట్‌మెంట్ అంతా గాలిస్తున్నాయి.

శారద పడుకున్న బెర్త్ మీద ఒక ప్రక్క ఖాళీగా వున్న ప్రదేశంలో సర్దుకొని కూర్చుంది ఆ యువతి. పైట కొంగుతో ముఖానికి పట్టిన చెమట తుడుచుకోసాగింది.

ఆమెనే పరిశీలనగా చూడసాగాడు విశ్వం. అది గమనించిన ఆ యువతి ముఖం యింకో వైపు త్రిప్పుకుంది. విశ్వం మనసులో ఏదో అనుమానం పొడసూపింది!

''ఎక్కడికెళ్లాలమ్మా?'' అని అడిగాడు ఆమెకు ఎదురుగా వున్న బెర్త్ మీద కూర్చొని!

ఆ యువతి వులిక్కిపడి ''ఆ! ఎక్కడికీ లేదు. ఇక్కడికే..తిరుపతి దాకా'' అంటూ తడబడుతూ చెప్పింది.

ఆ కంగారు, తడబాటు గమనించిన విశ్వం మనసులో అనుమానం మరింతగా చోటు చేసుకుంది.

''ఒక్కదానివే బయలుదేరినట్లున్నావు. మీవాళ్లు ఎవరూ రాలేదా?'' అని మళ్లీ అడిగాడు.

''ఉన్నారండీ! ప్రక్క పెట్టెలో వుంటారేమో!'' అన్నది ముభావంగా!

ఆశ్చర్యపోయాడు విశ్వం ఆమె జవాబుకి!

ఇంతలో టి.టి.ఇ. వచ్చాడు వాళ్ల దగ్గరికి. విశ్వం జేబులో నుండి టిక్కెట్లు తీసి చూపించాడు. తర్వాత ఆ యువతిని టిక్కెట్టు అడిగాడు టి.టి.ఇ. దాంతో ఆ యువతి గాభరాపడిపోయింది.

''టిక్కెట్టా! లేదు. అహ! వుంది. ప్రక్కనే మా వాళ్ల దగ్గర వుంది'' అంటూ పొంతన లేకుండా మాట్లాడసాగింది.

తన సర్వీసులో యిలాంటి వాళ్లని ఎందరినో చూసిన అనుభవంతో టి.టి.ఇ.కోపంగా ''చూడమ్మాయ్! టిక్కెట్టు లేకుండా రిజర్వుడ్ కంపార్ట్‌మెంట్ ఎక్కడం నేరం. ఫైన్ కట్టాలి. ఎక్కడివరకు వెళ్లాలో చెప్పు. రసీదు రాస్తాను'' అన్నాడు.

ఆ యువతి ముఖంలో భయం చోటుచేసుకుంది!

''సార్! నా దగ్గర డబ్బు లేదు సార్!'' అన్నది హీన స్వరంతో.

''అయితే ప్రక్క స్టేషనల్లో నిన్ను పోలీసులకు అప్పగించాల్సి వుంటుంది'' అన్నాడు టి.టి.యి. కరుగ్గా!

దాంతో ఆ యువతి ఏడవసాగింది!

ఇదంతా గమనిస్తున్న విశ్వం టి.టి.యి. వైపు తిరిగి ''సార్! ఈ అమ్మాయికి నెల్లూరు వరకు టికెట్ రాయండి. డబ్బు నేనిస్తాను'' అన్నాడు.

టి.టి.యి. రసీదు రాసిచ్చి డబ్బు తీసుకొని

వెళ్లిపోయాడు!

భార్యను నిద్రలేపాడు విశ్వం!

''శారదా! ఈ అమ్మాయిని నీ దగ్గర కూర్చోబెట్టుకో! నెల్లూరు వరకు మనతోనే వస్తుంది'' అని చెప్పాడు.

శారద లేచి కూర్చుంటూ ''ఏం పేరమ్మా?'' అని అడిగింది.

''నా పేరు పావని అండీ!'' అని బదులిచ్చింది ఆ యువతి.

విశ్వం పావని వైపు సీరియస్‌గా చూస్తూ ''పావనీ నిజం చెప్పు! నీ వాలకం అనుమానాస్పదంగా వుంది. ఇంత అర్ధరాత్రి వేళ ఒంటరిగా తిరుపతి ఎందుకు వెళుతున్నావు. టిక్కెట్టు లేకుండా, డబ్బు లేకుండా ఈ ప్రయాణం ఏమిటి?'' అని గద్దించాడు.

అతని కంఠంలోని కరుకుతనానికి పావని భయపడిపోయింది. సమాధానం చెప్పలేక చేతుల్లో ముఖం దాచుకొని భోరున ఏడవసాగింది. శారద పావనిని దగ్గరకు తీసుకుని విశ్వం వైపు తిరిగి ''మరీ గాభరా పెట్టకండి చిన్నపిల్లని. నెల్లూరు వెళ్లాక అన్ని వివరాలు కనుక్కుందాంలెండి!'' అన్నది.

విశ్వం మరేమీ మాట్లాడకుండా తన బెర్త్ మీదికి ఎక్కి పడుకున్నాడు.

★ ★ ★

నెల్లూరు స్టేషన్లో దిగారు శారద, విశ్వం! వారితోపాటు దిగిన పావని ఎవరికోసమో అన్నట్లు ప్లాట్‌ఫారం అంతా వెదకసాగింది చూపులతో! అయితే ఆమె ఆశించిన వాళ్లు కనిపించలేదేమో నిరాశగా నిలుచుండిపోయింది.

''పదమ్మా పావనీ! మా యింటికి వెళదాం'' అంటూ పావని చేయి పట్టుకుంది శారద!

విధిలేక నడుస్తున్నట్లుగా వారి వెంట నడవసాగింది పావని. ఆటో ఎక్కి బాలాజీ నగర్‌లోని తమ యింటి ముందు దిగారు విశ్వం, శారదలు పావనితోపాటుగా.

ఉదయం టిఫిన్ చేస్తుండగా విశ్వం మళ్లీ పావనిని ఆమె గురించి వివరాలు అడిగాడు.


తలవంచుకొని నేలచూపులు చూస్తూ బదులు చెప్పలేదు పావని. అయితే ఆమె ముఖంలో చోటుచేసుకున్న ఏదో తప్పు చేశానన్న ఫీలింగ్ ఆ దంపతుల దృష్టిని దాటిపోలేదు.

టిఫిన్ చెయ్యడం పూర్తయ్యాక పావనిని సోఫాలో తమ మధ్యలో కూర్చోబెట్టుకొని చెరో ప్రక్కన కూర్చున్నారు ఆ దంపతులు!

''చూడు తల్లీ! నువ్వెవరో, అర్ధరాత్రి ఒంటరిగా ఎందుకు రైలు ఎక్కావో, ఎక్కడికి ప్రయాణం అయ్యావో యింతవరకు నువ్వు చెప్పనే లేదు. నువ్వు చెప్పకపోయినా మా అనుభవంతో ఎంతో కొంత గ్రహించగలం. మా బిడ్డలాంటి దానివి నువ్వు. నిజం చెప్పు! నీకేం భయం లేదు. నీకు ఎలాంటి కష్టం కలగకుండా చూసే బాధ్యత నాది'' అంటూ ఎంతో అనునయంగా బుజ్జగిస్తూ అడిగాడు విశ్వం!

శారద పావని తలపై చెయ్యి వేసి ఆప్యాయంగా ''చూడు పావనీ! మేము విజయవాడ ఎందుకు వెళ్లి వస్తున్నామో తెలుసా? మా ఒక్కగానొక్క కూతురి చితాభస్మాన్ని కృష్ణానదిలో నిమజ్జనం చేసి వస్తున్నాం. ఆ పరిస్థితి మాకెందుకొచ్చిందో తెలుసా? మా శిరీష వయసు వేడిలో,

తొందరపాటుతో తీసుకున్న నిర్ణయాల కారణంగా యింత అనర్థం జరిగింది. మేము అనుభవిస్తున్న యిలాంటి కడుపుకోత ఇంకే తల్లిదండ్రులు అనుభవించకూడదని మా ఆరాటం తల్లీ! అందుకే నిజం చెప్పు'' అన్నది.



వారిద్దరి మాటల్లోని వాత్సల్యానికి, ఆదరణకు చలించిపోయింది పావని! తను ఎంతటి పొరపాటు చేసిందో ఆమె మనసుకి బోధపడసాగింది. అందుకే దాపరికం లేకుండా నిజం చెప్పసాగింది.

''మాది ఒంగోలు దగ్గర్లోని నందలూరు గ్రామం. మా నాన్న వ్యవసాయ కూలీ! నన్ను బాగా చదివించి వృద్ధిలోకి తేవాలని మా తల్లిదండ్రుల ఆశ. అందుకే నన్ను ఒంగోలు కాలేజీలో చేర్చి చదివిస్తున్నారు. ఇంటర్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను ప్రస్తుతం. మా క్లాస్‌మేట్ వేణు, నేను గత ఏడాదిగా ప్రేమించుకుంటున్నాం. వాళ్లదీ మావూరే. వాళ్ల నాన్న చాలా ఆస్తిపరుడు. రైలుమిల్లులు, సినిమా హాల్ వున్నాయి. 'నీతో పెళ్లికి మా యింట్లో వాళ్లు చచ్చినా ఒప్పుకోరు. కనుక తిరుపతి వెళ్లి అక్కడ

## ఆ అవసరం లేదు

సినీతారలకి కొంతమంది క్లోజ్ ఫ్రెండ్స్ ఉంటారు. హీరోయిన్స్ అయితే తమకిష్టమైన వారితో దోస్తీ చేస్తారు. అమీషా పటేల్ మాత్రం తనకి బాయ్ ఫ్రెండ్స్ అవసరమే లేదంటోంది. 'చాలా మందిలాగా నాకు బోలెడంతమంది బాయ్‌ఫ్రెండ్స్ లేరు. ఇంకా చెప్పాలంటే నాకసలు బాయ్‌ఫ్రెండ్స్‌తో తిరగడం అంటేనే ఇష్టం ఉండదు' ఒక డైరెక్టర్‌తో చాలా క్లోజ్‌గా తిరుగుతోందంటూ రూమర్లు వస్తున్న తరుణంలో అమీషా ఇలా వ్యాఖ్యానించడం చర్చనీయాంశమైంది. 'అసలు నేను సినిమాల్లోకి ఎందుకొచ్చానా అని ఒక్కోసారి అనుకుంటుంటాను. అదే టైంలో ఇతర బిజినెస్‌ల్ని పరిశీలిస్తే బాలీవుడ్‌లోనే హేపీగా ఉండగలననిపిస్తోంది. కెరీర్‌లో రాజకీయాల్ని భరించడం చాలా కష్టం. సినిమా ఇండస్ట్రీలో పోటీ ఉన్నా హేపీగా ఉండొచ్చు' అంటోంది.

## బిజీ తార

చిన్నప్పుడు ఎన్నో కలలు కంటూ, అవన్నీ నిజమయితే బాగుండననుకుంటాం. మూడేళ్ళ క్రితం ఫెమీనా మిస్ వరల్డ్‌గా ఎంపికై, బాలీవుడ్‌లోకి ప్రవేశించిన ప్రియాంకాచోప్రాని కదిపితే తాను కన్న కలల గురించి ఏకధాటిగా లెక్చర్ ఇస్తుంది. 'చిన్నప్పుడు గోడలమీద సినిమా పోస్టర్లు చూసి ఎంతో ఇన్‌స్పైర్ అయ్యేదాన్ని. సినిమా తారల్ని కలుసుకోవాలనుకునేదాన్ని. అయితే బాలీవుడ్‌లోకి ప్రవేశించాలని ఎప్పుడూ అనుకోలేదు' అంటోంది ప్రియాంకా. అందాజ్ చిత్రం తర్వాత ఆమెకి ఎన్నో ఆఫర్లు వచ్చాయి. ఇప్పుడు సల్మాన్, అక్షయ్‌తో కలిసి నటిస్తున్న 'ముజే దోస్తీ కరోగీ' చిత్రంలో ఆమె పాత్ర విభిన్నంగా ఉంటుందంటున్నారు. ఇదిలా ఉంటే చిన్నప్పుడు ఎయిరోనాటికల్ ఇంజనీర్ కావాలనుకున్నానని చెప్పే ప్రియాంకాకి సైకాలజీ చదవాలని ఉండేదట. కానీ సినిమా ఇండస్ట్రీ లోకొచ్చాక అవన్నీ తెరమరుగైపోయినా ప్రేక్షకుల మనస్తత్వాన్ని అంచనా వేసే పనిలో మాత్రం బిజీగా ఉన్నానంటోంది.



పెళ్లి చేసుకొని తిరిగొద్దాం. అప్పుడు కాదన లేరు' అని వేణు నాతో అన్నాడు. అది నిజమేననుకొని నేను అంగీకరించాను. రాత్రి తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కాలని అనుకున్నాం. ఇంట్లో తెలియకుండా నేను అనుకున్నట్లుగానే ట్రెయిన్ ఎక్కాను. కానీ ఎందుచేతనో వేణుమాత్రం రాలేదు. ఏమైందో ఏమో!''

పావని చెప్పిన విషయాలు విన్న తర్వాత గుండెలు భారంతో బరువెక్కాయి ఆ దంపతులిద్దరికీ!

'ఎంత గండం గడిచింది ఈ అమ్మాయికి! తమ కూతురు శిరీషలాగే అనాలోచిత నిర్ణయం తీసుకొని బంగారు భవిష్యత్తుని బుగ్గి చేసుకోబోయింది. కానీ ఏ అదృష్టమో ఈమెను తమ దగ్గరికి చేర్చింది' అనుకున్నారు మనసులో!

''పావనీ! ప్రేమ అనేది ఈ వయసులో మీకు చాలా ఆకర్షణీయంగా, గొప్పగా అనిపించవచ్చు. తల్లిదండ్రుల ప్రేమానురాగాలు కూడా ఆ ప్రేమ ముందు మీకు చాలా తృణప్రాయంగా అనిపించవచ్చు. అది సహజం.'' అన్నాడు విశ్వం!

తప్పు గ్రహించినదానిలా తలవంచుకుంది పావని!

విశ్వం మళ్లీ తన మాటలను కొనసాగించాడు!

''ప్రేమ అనే ఆ ఆకర్షణ నుండి, మైకం నుండి తేరుకొని ఒక్క క్షణం ఆలోచించగలిగితే జీవితం విలువ ఏమిటో మీకు తెలిసొస్తుంది.

మీమీదే ప్రాణాలు పెట్టుకొని బ్రతికే తల్లిదండ్రుల తపన, ఆరాటం, ప్రేమ మీకు అర్థం అవుతాయి. అప్పుడిలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరు. అనాలోచితంగా ఇలా ఇల్లువిడిచి వెళ్లిపోయిన ఆడపిల్లలు ఆ తర్వాత ఎలాంటి భయంకరమైన అనుభవాలను చవి చూస్తున్నారో మీకు తెలీదు. కొందరు మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. మరికొందరు నరకకూపంలాంటి వేశ్యాగృహాలలోకి నెట్టబడతారు. సమాజంలో గౌరవం కోల్పోయి, అవహేళనలు ఎదుర్కొంటూ దయనీయ స్థితిలో బ్రతుకుతారు. అందమైన జీవితాన్ని అంధకారమయం చేసుకుంటారు.

కన్నవాళ్లకు కడుపుకోతను బహుమతిగా యిస్తారు. జీవితం ఎంతో విలువైనది పావనీ! దాన్ని అందంగా తీర్చిదిద్దుకోవడం మన చేతుల్లో వుంది. ఈ వయసులో మీరు తీసుకునే తొందరపాటు నిర్ణయాల కారణంగా జీవితంలో అపశృతులు చోటు చేసుకోకూడదు''

విశ్వం చెప్పిన మాటలు విన్నాక పావనిలో పరివర్తన చోటు చేసుకుంది. తను ఎంత ఘోరమైన పొరపాటు చేసిందో ఆమెకు అర్థం అయింది.

''నన్ను క్షమించండి అంకుల్! నేను చెయ్యకూడని తప్పు చేశానని నాకు తెలిసేలా చేశారు. మీరే కాపాడి వుండకపోతే నా పరిస్థితి ఏమిటో తలచుకుంటేనే భయంగా వుంది. మీకు ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియటం లేదు'' అంటూ చేతులు జోడించి యిద్దరికీ నమస్కరించింది పావని.

వెంటనే ఏదో గుర్తొచ్చినట్లు భయంతో వణికిపోసాగింది!

''కానీ యిప్పుడు నేను యింటికి ఎలా వెళ్లగలను అంకుల్? నేను యింట్లోనుంచి వచ్చేసిన విషయం మా నాన్నకు ఈపాటికి తెలిసేవుంటుంది. నన్ను యింట్లోకి రానిస్తాడా? అసలు నన్ను చూడగానే కోపంతో నరికిపారేస్తాడేమో!'' అని విశ్వం వడిలో తలవాల్చి ఏడ్వసాగింది పావని!

విశ్వం పావనిని ఓదారుస్తూ, ''నువ్వేం భయపడకు పావనీ! ఈ విషయం నేను చూసుకుంటాను.

మీ నాన్నతో అన్నీ వివరంగా మాట్లాడి ఆయనకు నచ్చచెప్పి నిన్ను ఏమీ అనకుండా చూసే బాధ్యత నాది. నువ్వు నిశ్చింతగా వుండు తల్లీ!

ఇక ప్రేమ, వేణు అంటావా? అదంతా ప్రస్తుతానికి మర్చిపో! ఐదారేళ్లు శ్రద్ధగా చదువుకొని జీవితాన్ని అందంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకో!'' అన్నాడు.

మరొక్కసారి ఆ దంపతులిద్దరికీ కృతజ్ఞతతో నమస్కరించింది పావని! ✪